విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 18, ఏప్రిల్ -2025 4 పేజీలు



బంగారంతో ఉడాయించిన కేటుగాడు అరెస్ట్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు:బంగారు ఆభరణాల తయారీ షాపులో నమ్మకంగా పనిచేస్తూ 130 గ్రాముల బంగారంతో ఉడాయించిన కేటుగాడ్ని నెల్లూరు సంతపేట పోలీసులు అరెస్ట్ చేసి అతని వద్ద నుండి 5లక్షలా 40వేల రూపాయల విలువైన 108 గ్రాముల బంగారాన్ని రికవరీ చేశారు. సంతపేట పోలీస్ స్టేషన్ లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో నగర ఇంఛార్జ్ డిఎస్పీ జి. శ్రీనివాసరావు కేసు వివరాలను తెలియజేశారు. నెల్లూరు కొరడావీధిలోని షేక్ నిజాంకు చెందిన బంగారు ఆభరణాల దుకాణంలో గత కొంతకాలంగా వెంకటేశ్వరపురంకు చెందిన షేక్ మన్సూర్ నమ్మకంగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గత నెల 8వ తేదీనా 130 గ్రాముల ప్యూర్ బంగారాన్ని మన్సూర్‌కి ఇచ్చి కరిగించుకుని రావాలని యజమాని నిజాం చెప్పారు. కరిగించుకుని వస్తానని వెళ్లిన మన్సూర్ ఇక రాలేదు. 130 గ్రాముల బంగారంతో ఉడాయించాడు. విషయాన్ని గ్రహించిన యజమాని నిజాం సంతపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. సిఐ దశరథరామారావు, ఎస్సై భాల కృష్ణ వారి బృందం సాంకేతికత ఆధారంగా బుధవారం ముద్దాయిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేశారు. చోరీ చేసిన 130 గ్రాముల బంగారంలో 108 గ్రాముల బంగారాన్ని రికవరీ చేసినట్లు డిఎస్పీ శ్రీనివాసరావు తెలియజేశారు. ముద్దాయి మన్సూర్ ను రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నట్లు తెలియజేశారు.

రైతుల ప్రయోజనాలే లక్ష్యం.. రబీకి 3 లక్షల ఎకరాలకు సాగునీరు

41 టీఎంసీలు నీటిని కేటాయిస్తూ సాగునీటి సలహా మండలి తీర్మానం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా జిల్లాలో రెండో పంట రబీకి సంబంధించి 3లక్షల పైగా ఎకరాలకు 41 టిఎంసిల నీటిని కేటాయిస్తూ సాగునీటి సలహామండలిలో తీర్మానించినట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. గురువారం ఉదయం నగరంలోని జిల్లాపరిషత్ సమావేశ మందిరంలో జిల్లా సాగునీటి సలహామండలి సమావేశం జిల్లా కలెక్టర్ ఆనంద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి, సర్వేపల్లి, నెల్లూరు రూరల్, కోవూరు, ఉదయగిరి, కావలి ఎమ్మెల్యేలు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, కాకర్ల సురేష్, దగుమాటి వెంకట కృష్ణారెడ్డి, ప్రాజెక్టు, డిస్ట్రిబ్యూటరీ, నీటిసంఘాల అధ్యక్షులు, రైతుసంఘాల నాయకులు, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సోమశిల, కండలేరు జలాశయాల్లో ప్రస్తుత నీటి నిల్వలు, ఎంతమేర రబీ పంటకు నీటిని కేటాయించాలి, చెన్నై, తిరుపతికి తెలుగుగంగ ద్వారా నీటి కేటాయింపులు, సాగునీటి కాలువల నిర్వహణ, పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు, లష్కర్లకు జీతాల బకాయిల చెల్లింపు మొదల్కైన అంశాలపై మంత్రి ఆనం, ఎమ్మెల్యేలు, జిల్లాలో నూతనంగా ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులు ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన నీటిసంఘాల అధ్యక్షులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సుమారు ఆరేళ్ల అనంతరం తమ ప్రభుత్వం నీటిసంఘాలకు అధ్యక్షులను, సభ్యులను నియమించినట్లు చెప్పారు. రైతులకు అన్నివిధాలా అండగా వుండాలనే ప్రధానలక్ష్యంతోనే నీటిసంఘాలకు ఎన్నికలు నిర్వహించినట్లు చెప్పారు. నీటి సంఘాల అధ్యక్షులందరూ సాగునీటి యాజమాన్యంలో కీలక భూమిక పోషించాలని మంత్రి పిలుపునిచ్చారు. రబీ పంట అవసరాల మేరకు ఏ ప్రాంతాల్లో నీరు ఎక్కువగా కావాలి, ఎక్కడ తక్కువగా కావాలో అంచనా వేసి ఎమ్మెల్యేలు, రైతుల సూచనల మేరకు నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు. మే నెల 5వ తేదీ నుంచి సోమశిల జలాశయం నుంచి నీటిని పంట కాలువలకు విడుదల చేయనున్నట్లు మంత్రి పేర్కొన్నారు.

జిల్లాలో ప్రస్తుతం సోమశిల జలాశయం పరిధిలో 52.653 టిఎంసీల నీటినిల్వ, కనిగిరి, సర్వేపల్లి రిజరాయర్లలో 3.615 టిఎంసిల నీటి నిల్వ కలిపి మొత్తం 56.268 టిఎంసిల నీటినిల్వలో డెడ్ స్టోరేజి 7,500 టిఎంసిలు, నీటి ఆవిరి 1500 టిఎంసిలు, నెల్లూరు కార్పొరేషన్, కావలి, అల్లూరు, ఆత్మకూరు

2

ఎంపీ వేమిరెడ్డి ముందస్తు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర బ్యూరోనెల్లూరు:నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ముందస్తుఘనంగా జరిగాయి. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ నెల 19న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పుట్టినరోజు నేపథ్యంలో గురువారం సాయంత్రం టిడిపి నాయకులు డేవిన్ జాన్,అనుచరులు నెల్లూరులోని గీతామయి వృద్ధుల ఆశ్రమం, వియాని, విశ్వ భారతి అంధుల ఆశ్రమానికి 50 వేల విలువైన నిత్యావసర సరకులను ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేతులమీదుగా వితరణ చేశారు. అనంతరం కేకు కట్ చేశారు. ఈ సందర్భంగా ప్రశాంతమ్మ మాట్లాడుతూఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా డేవిడ్ జాన్ ఇంత మంచి కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. అందరికీ మంచి భవిష్యత్తు ఉంటుందని, ఇంతమంది యువత తమ వెంట ఉండటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సొంత డబ్బులు పెట్టుకుని అనాధాశ్రమాలకు నిత్యావసర సరకులు అందించారని కొనియాడారు. ఈ సందర్భంగా యువతకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలుతెలియజేశారు. కార్యక్రమంలోరాజేష్ రెడ్డి,మౌళి,శామ్యూల్, హరి,పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కావలిలో దోపిడీ దొంగలు బీభత్సం

విశాలాంధ్ర-కావలి :డోర్ లాక్ వేసిన ఇళ్లను టార్గెట్ చేసిన దొంగలు కావలిలో పట్టపగలే వరుసగా నాలుగు ఇళ్లలో చోరీలకు పాల్పడ్డారు. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం 12 లో గానే ఈ దొంగతనాల వ్యవహారం యదేచ్ఛగా సాగింది.మెత్తం 50 సవర్ల బంగారు ఆభరణాలు,కేజి వెండి,రూ.10 వేలు డబ్బులు అపహరణ జరిగింది.వరుస ఘటనలతో ఆవాక్కు అయిన పట్టణ ప్రజలు పోలీస్ నిఘా లోపం చర్యలను నిరసిస్తున్నారు. ఇటీవల కాలంలో తాళం వేసిన ఇల్లే లక్ష్యంగా దొంగలు పేట్రేగిపోతున్నారు. పట్టణంలోని విద్యుత్ కార్యాలయం పక్కనే ఉన్న సూరే ప్రభాకర్ రెడ్డి, లలిత దంపతుల ఇంట్లో 40 సవర్ల వరకు బంగారం పోయింది. అదేవిధంగా అక్కడకు సమీపంలో ఉన్న గోడల ప్రతాపరెడ్డి నివాసంలో కిలో వరకు వెండి వస్తువులు అపహరణకు గురయ్యాయి. ఇందిరా నగర్ లో ఏ అరుణ అనే ఉపాధ్యాయుని నివాసంలో పదివేల రూపాయలు నగదు, ఉత్తర జనతా పేటలో ఏ లక్ష్మీ ప్రసన్న అనే ఉపాధ్యాయుని వెంట తొమ్మిది సవర్ల బంగారం నగలు దొంగలు అపహరించుకుపోయారు. దొంగలు ఓ కారులో వచ్చినట్లు స్థానికులు ద్వారా అందుతున్న సమాచారం. కావలి డిఎస్పి శ్రీధర్ ఒకటో పట్టణ సిఐ ఫిరోజు విచారణ జరుపుతున్నారు.

మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరించిన ఇంటూరి

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు పట్టణంలోని టిఆర్ఆర్ గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కందుకూరు శాసన సభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, తల్లిదండ్రుల ఆశలు - ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామన్నారు. గత ప్రభుత్వాలు పాఠ్యపుస్తకాలను అందించడంలో నిర్లక్ష్యం వహించాయి. మోడల్ స్కూల్స్ విద్యా సంవత్సరం ప్రారంభమైన తర్వాత మూడు నాలుగు నెలలకే విద్యార్థులకు పుస్తకాలు ఇవ్వడం జరిగేది. కానీ ప్రస్తుతం ప్రభుత్వం చదువుకునే పేదవారి పిల్లలు ఏ ఇబ్బందులూ లేకుండా చదువుకోవాలనే ఉద్దేశంతో ముందుకు పరిపాల సాగిస్తుందని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి యువ నాయకులు నారా లోకేష్ నేతృత్వంలో విద్యా రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.. పాదయాత్ర సమయంలో ఎంతోమంది విద్యార్థుల తల్లిదండ్రులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నారని తెలిపారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు మొదటిసారిగా మధ్యాహ్నం భోజనం పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనతనారా లోకేష్ ని తెలిపారు.పేద విద్యార్థులకు కాంపిటేటివ్ ఎగ్జామ్స్‌కు అవసరమైన మెటీరియల్, నెట్ గైడెన్స్ అందిస్తామని హామీ ఇచ్చారు. గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు కూడా కార్పొరేట్ స్కూల్స్ విద్యార్థులతో పోటీ పడగలరనే నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నామని తెలిపారు నియోజకవర్గంలో పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ఆగస్టు 15వ తేదీన ప్రోత్సహిస్తూ, కొత్త తరం విద్యార్థులకు స్ఫూర్తినిచ్చేలా సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే తెలియజేశారు..అనంతరం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంలి విగ్రహాన్ని కళాశాల

ప్రాంగణంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు..బాస్కెట్ బాల్ అసోసియేషన్ దాతల సహకారంతో టి ఆర్ ఆర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో నిర్మించిన బాస్కెట్ బాల్ కోర్టును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ని టి.ఆర్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగూర్ వలి శాలువాతో ఘనంగా సత్కరించారు.బాస్కెట్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఏర్పాటుకు సహకరించిన దాతలను ఎమ్మెల్యే శాలువాతో సత్కరించారు..ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నాగూర్ వలి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్ని రోశయ్య, పట్టణ మాజీ టిడిపి అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, నాదెళ్ల వెంకట రమణయ్య, గడ్డం మాలకొండయ్య, మర్రిపూడి శ్రీను, ముఖ్య నాయకులు కళాశాల సిబ్బంది బాస్కెట్ బాల్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రబీకి 3 లక్షల ఎకరాలకు సాగునీరు

(మొదటి పేజీ తరవాయి)

తదితర పట్టణాల తాగునీటి అవసరాలకు 3,500 టిఎంసిలు మొత్తం 12.500 టిఎంసిల నీరు మినహాయించగా 43.768 టిఎంసిల నీటి లభ్యత ఉన్నట్లు మంత్రి చెప్పారు. ఇందులో సుమారు 36 టిఎంసిల వరకు నీటిని పొదుపుగా రబీ పంట సాగునీటి అవసరాలకు వినియోగించుకుని 10టిఎంసిల నీటిని భవిష్యత్ అవసరాలు, రాబోయే ఖరీఫ్ పంట కోసం నీటిని నిల్వచేసుకునేలా ప్రణాళికాబద్ధంగా నీటిని వాడుకునేందుకు అందరూ సహకరించాలని మంత్రి కోరారు. ఐఎబీ సమావేశంలో ఎమ్మెల్యేలు, నీటి సంఘాల అధ్యక్షులు అందరి ఆమోదం మేరకు రెండో పంట రబీకి సుమారు 3లక్షల పైగా ఎకరాలకు 41 టిఎంసిల నీటిని కేటాయించాలని తీర్మానించినట్లు చెప్పారు.రైతులందరూ తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలు వేసేలా వ్యవసాయాధికారులు ఈనెల 21 నుంచి 30వరకు ముమ్మరంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆదేశించారు. అన్నిరకాల విత్తనాలను సిద్ధంగా చేసుకోవాలని, ఎక్కడైనా విత్తనాల కొరత వుంటే ముందగా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన విత్తనాలు అందుబాటులో వుంచుకోవాలని సూచించారు. 4లక్షల ఎకరాలకు తక్కువ కాకుండా ధాన్యం విత్తనాలను సిద్ధం చేసుకోవాలన్నారు. జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి 191 కోట్ల రూపాయల విలువైన 1.09 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు మంత్రి చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ధాన్యం విక్రయించిన 24 నుంచి 48 గంటల్లోనే రైతుల ఖాతాలకు నగదు జమచేశామని, రైతుల పట్ల తమ ప్రభుత్వానికి వున్న చిత్తశుద్ధికి ఇది ఒక నిదర్శనంగా మంత్రి ఆనం చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి, కూటమి ప్రభుత్వానికి మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు.

నీటి సంఘాల అధ్యక్షులు కీలకంగా పనిచేయాలి : ఎమ్మెల్యే సోమిరెడ్డి

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సోమశిల, కండలేరు జలాశయాల్లో 100 టిఎంసీల నీటి నిల్వలు గల ఏకైక జిల్లా నెల్లూరుజిల్లా మాత్రమేనని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి అన్నారు. సాగునీటి నిర్వహణలో నీటి సంఘాల అధ్యక్షులు కీలకంగా పనిచేయాలన్నారు.

చివరి ఆయకట్టు వరకు నీరందించాలి : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి

కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలోనే అతిపెద్ద డెల్టా ప్రాంతం కోవూరు అని, 1.93 లక్షల మెట్రిక్ టన్నులతో కోవూరు నియోజకవర్గ రైతులు 500కోట్ల టర్నోవర్ సాధించినట్లు చెప్పారు. సకాలంలో వర్షాలు పడడం, ధాన్యం కొనుగోళ్లలో అధికారుల సహాయ సహకారాలతో రైతులు సుభిక్షంగా వున్నారన్నారు.

డిఆర్ ఛానల్ పనులు చేపట్టాలి : ఎమ్మెల్యే కృష్ణారెడ్డి

ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారం చేపట్టిన తరువాత సకాలంలో వర్షాలు పడి అన్నదాతలు సంతోషంగా వున్నారన్నారు. కావలి కాలువ, దగదర్తి డిఆర్ ఛానల్ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. డిఆర్ ఛానల్ పరిధిలో 70వేల ఎకరాలకు నీరందించాల్సి వుందన్నారు.

ఉదయగిరిని ప్రత్యేకంగా చూడాలి : ఎమ్మెల్యే కాకర్ల సురేష్

మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గాన్ని ప్రత్యేకంగా చూడాలని ఎమ్మెల్యే సురేష్ మంత్రి ఆనంను కోరారు. డిస్ట్రిబ్యూటరీ ఛానల్స్‌ను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాలన్నారు. గండిపాలెం ప్రాజెక్టు నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలని కోరారు.

స్వర్ణముఖికి 3 టిఎంసిలు కేటాయించాలి : ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్‌చక్రవర్తి

తిరుపతి జిల్లా గూడూరు, సూళ్లూరుపేట, తిరుపతి పట్టణాలకు నీటిని 4.75 టిఎంసిలు కేటాయించడం చాలా సంతోషంగా వుందని, ఇందుకు మంత్రి ఆనంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్సీ బల్లి కల్యాణ్ చక్రవర్తి చెప్పారు. కోట, వాకాడు, చిట్టమూరు, నాయుడుపేట మండలాల ప్రధాన నీటివనరు అయిన స్వర్ణముఖి కింద 48చెరువులకు ఒకటిన్నర టిఎంసి, తాగునీటి అవసరాలకు 0.75 టిఎంసిలు కేటాయించినట్లు చెప్పారు. దీనిని 3 టిఎంసీలకు పెంచాలని కల్యాణ్ చక్రవర్తిని మంత్రిని కోరారు.

ఈ సమావేశంలో సోమశిల, పెన్నాడెల్టా, కందుకూరు కెనాల్ ప్రాజెక్టు కమిటీల చైర్మన్లు కేశవచౌదరి, రాజగోపాల్, మస్తానయ్య, కందుకూరు సబ్‌కలెక్టర్ శ్రీపూజ, ఆత్మకూరు ఆర్డీవో పావని, ఇరిగేషన్, సోమశిల, తెలుగుగంగ ఎస్ఈలు దేశ్‌నాయక్, వెంకటరమణారెడ్డి, రాధా కృష్ణారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, ఉద్యానవనశాఖ అధికారి సుబ్బారెడ్డి, ఎపిఎంఐపి పిడి శ్రీనివాసులు, సోమశిల ఈఈ మల్లికార్జున, సోమశిల, తెలుగుగంగ, ఇరిగేషన్ ఇంజనీరింగ్ అధికారులు, రైతుసంఘాల నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలనుబలోపేతంచేసేందుకుకూటమిప్రభుత్వంకృషి

విశాలాంధ్ర-బిట్రగుంట:చెత్త నుండిసంపదతయారీకేంద్రాల ద్వారాసంపదసృష్టించి గ్రామపంచాయతీలనుబలోపేతం చేసేందుకుఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశేషంగాకృషి చేస్తూ అవసరమైననిధులను మంజూరుచేస్తున్నారని జిల్లా పంచాయతీఅధికారిశ్రీధర్ రెడ్డి తెలిపారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన చెత్తనుండి సంపద తయారీ కేంద్రాల నిర్వహణ,పన్నుల వసూలు తదితర అంశాలపై బోగోలు మండలంలోని గ్రామ పంచాయితీ కార్యదర్శులతో గురువారం మండలపరిషత్ అభివృద్ధికార్యాలయంసమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయనమాట్లాడుతూఅన్నిగ్రామ పంచాయితీలలోఉపాధిహామీ పథకం ద్వారా చెత్తనుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మించినప్పటికీ గత ప్రభుత్వం నిధులు మంజూరు చేయనందువలన పథకం నిలిచిపోయిన మాటవాస్తవమని అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వాటన్నిటినీ తిరిగి వినియోగంలోనికి తీసుకునివచ్చి పంచాయితీల అభివృద్ధికి ఉపయోగించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు.ఇంటివద్దనుండి చెత్తసేకరణ విడతలవారీగా ప్రారంబించామని,క్రమంగా అన్నిగ్రామపంచాయతీలలోనూరు శాతం అమలుజరిగేలా చూస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఓ రాధామాధవిలత, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం,డిప్యూటీ ఎంపీడీవో నయూమ్, అన్ని పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

శబ్ద కాలుష్యం, ట్రాఫిక్ ఉల్లంఘనలు నియంత్రించాలి

విశాలాంధ్ర-కావలి : కావలి పట్టణ పరిధిలో విపరీతమైన శబ్ద కాలుష్యంతో తిరుగుతున్న వాహనాలను, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిని అరికట్టాలని నెల్లూరు జిల్లా ఎస్.సి.ఎస్.టి. జిల్లా విజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యులు ఇస్కల సాయిప్రసాద్ కోరారు. ఈ మేరకు ఆయన కావలి సబ్ డివిజనల్ పోలీస్ అధికారికి ఒక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొంతమంది బైక్ రైడర్లు పట్టణంలోని ట్రంకురోడ్డు, ఇతర ప్రాంతాలలో అధిక శబ్దాలు చేస్తూ, వేగంగా వాహనాలు నడుపుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.ముఖ్యంగా ట్రంకురోడ్డులో రద్దీగా ఉండే ప్రదేశాలలో అక్రమంగా పార్కింగ్ చేయడం వల్ల పాదచారులు , ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది.ఇటీవల కాలంలో ఆటోలలో డ్రైవర్తో పాటు ఇరువైపులా ప్రయాణికులను ఎక్కించుకుని, లౌడ్ స్పీకర్లు పెట్టుకుని అతి వేగంగా ప్రయాణిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బస్ స్టాండ్, ఒంగోలు బస్టాండ్, సినిమా హాళ్లు, విష్ణాలయం వీధి, కోర్టు కూడలి వంటి ప్రధానమైన ప్రాంతాలలో, చిన్న రహదారుల వద్ద అక్రమ పార్కింగ్ కారణంగా ప్రజలు, ఉద్యోగస్తులు, వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. దీనివల్ల కొన్నిసార్లు చిన్న ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, ప్రధాన కూడళ్లలో ప్రతినిత్యం పోలీసు రక్షణ ఏర్పాటు చేయాలని, మితిమీరిన వేగంతో వెళ్లే వాహనాలను, అధిక శబ్ద కాలుష్యం కలిగిస్తున్న వాహనాలను నియంత్రించాలని సాయిప్రసాద్ విజ్ఞప్తి చేశారు. అలాగే, లైసెన్స్ , పొల్యూషన్ సర్టిఫికేట్ లేని ఆటోలు, ఇతర వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ట్రంకురోడ్డులో నడిచే పాదచారులు , వాహనదారులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అక్రమ పార్కింగ్‌ను నిరోధించడానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసు అధికారులను అభ్యర్థించారు.

పారిశుధ్య కార్మికులకు నివాస స్థలాలు మంజూరుకు వినతి

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు నివాస స్థలము మంజూరుకు స్థానిక ఎంపిడిఓ అప్పాజీకి గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు గడ్డం నాగేశ్వరరావుతో కలిసి ఎంపీడీవోకు వినతిని అందజేసి అనంతరం మాట్లాడుతూగ్రామ పంచాయతీలో పర్మినెంట్ స్వీపర్లు ముగ్గురు, పార్ట్ టైం పిడబ్ల్యూఎస్ ఆపరేటర్ ఒకరు, కాంట్రాక్ట్ పిడబ్ల్యూఎస్ ఆపరేటర్లు ఎనిమిది మంది, ఇరవై ఒక్క మంది కాంట్రాక్ట్ స్వీపర్లు మొత్తం ముప్పై మూడు మంది పని పనిచేస్తున్నామన్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఒకే ఇంట్లో కొన్ని కుటుంబాలు కలిసి ఒకే ఇంటిలో అందరూ కలసి నివసిస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలు గా పంచాయితీ కార్మికులు అర్జీలు ఇస్తున్న వాటి గురించి ఎవరు పట్టించుకోలేదన్నారు. పంచాయితి కార్మికులు చాలించాలని జీతలతో జీవనం గడుపుకుంటున్నామన్నారు. ఇటీవల ఎంపీడీవో కార్యాలయం లో జరిగిన సాధారణ సర్వసభ సమావేశంకు శాసన సభ్యులు కాకర్ల సురేష్ పంచాయతీ కార్మికులకు ఇండ్ల స్థలలు, కాలనీలు శాంక్షన్ చేయిస్తామని తెలిపారని కావున తమరు మా యందు దయవుంచి శాసన సభ్యులు కాకర్ల సురేశ్ దృష్టికి తీసుకెళ్ళి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పేద కార్మికులకు ఇండ్ల స్థలలు కాలనీలు శాంక్షన్ చేయించాలని కోరారు.

అంధ యువకుడుకి చేయూత :జనసేన వీరమహిళ కొప్పుల లక్ష్మి

విశాలాంధ్ర-కావలి : సురేంద్ర అనే యువకుడు పుట్టుకతోనే అంధుడు బీద కుటుంబం,తండ్రి చిన్నప్పుడే చనిపోయాడు అలాంటి పిల్లవాడికి చిన్నప్పటి నుండి తెలివితేటలు, చదువుకోవాలన్న కోరిక చూసి స్పందించిన కావలి జనసేన వీరమహిళ కొప్పుల లక్ష్మి కుర్రాడిని.. నావజీవన్ బ్లైండ్ స్కూల్, తిరుపతి హాస్టల్‌లో చేర్పించి ఎల్‌కేజీ నుండి డిగ్రీ వరకు తన సొంత డబ్బులతో చదివించి ఈ రోజు డిగ్రీ పూర్తి చేయించే వరకు చేయూత నివ్వడం మరీ ముఖ్యంగా లక్ష్మికి అతను తన బందువు, కులము కాకపోయినా కేవలము మానవతా దృక్పథముతో సాయము చేయడము హర్షణీయం. ఈ యువకుడు అన్నిట్లో అత్యధిక మార్కులతో ఉత్తీర్ణమౌతు వచ్చాడు. ఉపముఖ్య మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ వీరాభిమాని ఒకసారి కలవాలని కోరిక మేరకు కావలి జనసేన పార్టీ కార్యాలయానికి వచ్చి ఇంచార్జ్ శ్రీ అళహరి సుధాకర్ ని కలసి అతని కోరిక తెలిపాడు. అతని కోరికమేరకు తప్పక ప్రయత్నము చేస్తానని అళహరి సుధాకర్ మాట ఇచ్చారు. ఇదే సందర్భంగా ఆ కుర్రవాడికి ఆర్థిక సహాయము కూడా చేశారు. అదేవిధంగా ప్రభుత్వము తరుపున అంధ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని వాటికి తప్పక అప్లై చెయ్యమని తప్పక ఉద్యోగము వస్తుందని ఆ కుర్రవాడికి సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమములో వారి అమ్మ చేని శ్రీదేవి, జనసేన వీర మహిళలు యాజ్ఞా. లక్ష్మి, ప్రసన్న, లక్ష్మి, సాదు శ్రీధర్, రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం సాధ్యం

విశాలాంధ్ర-ముత్తుకూరు :బాలింతలు, గర్భవతులు, పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం వల్లనే ఆరోగ్యంగా ఉండే అవకాశం ఉంటుందని ముత్తుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు దేవి కృప తెలిపారు. గురువారం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మండలంలోని ముత్తుకూరు, పంటపాలెం, పిడతా పోలూరు సెక్టర్ల పరిధిలో నీ అంగన్వాడి కేంద్రాలలో పౌష్టికాహార పక్షోత్సవాల కార్యక్రమాలు జరుగుతున్నాయి. దొరుగుల పాలెం పంచాయతీ పరిధిలోని పడమటి నాగులదొరువు అంగన్వాడి కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో వైద్యులు దేవికృప ప్రసంగించారు. ప్రతి ఒక్కరు శరీరానికి అవసరమైనటువంటి పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఆనందంగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బమ్మ, ఏఎన్ఎం పద్మావతి, సుధా, అంగన్వాడీ కార్యకర్తలు సువర్ణ, కోటమ్మ, లక్ష్మమ్మ, మేరీ నిర్మల, శిరీష, మనోజ తదితరులు పాల్గొన్నారు. అలాగే పిడత పోలూరు సెక్టార్ పరిధిలోని పొట్టింపాడు దళితవాడ అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల మాట్లాడుతూ ఈనెల 8 నుండి 22వ తేదీ వరకు పౌష్టికాహార పక్షోత్సవాల నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్ కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే ఎస్సీల అభ్యున్నతి

విశాలాంధ్ర-మనుబోలు: కూటమి ప్రభుత్వంతోనే ఎస్సీల అభ్యున్నతి సాధ్యమవుతుందని రాష్ట్ర ఎస్సీ నాయకుడు రాయపాటి కిరణ్ తెలిపారు. గురువారం ఆయన మనుబోలు మీడియాతో మాట్లాడుతూ టిడిపి హయాంలో బాలయోగిని లోక సభ స్పీకర్ గా ఎన్నుకున్నారని, అదేవిధంగా ప్రతి భారతిని స్పీకర్ గా చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎస్సీల మనుగడ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వంలో కమిషన్ కమిటీల ద్వారా అధ్యయనం చేసి వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు.ప్రతి ఎస్సీ నాయకుడు గర్వంగా చెప్పుకునేలా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సుప్రీం కోర్టు ఏడు మంది జడ్జీలతో వర్గీకరణకు బిల్లు తీర్పు ఇవ్వడాన్ని కూడా ఆస్వాదిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతల వెంకటేశ్వర్లు, మోమిడి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌టి కాలనీ వాసులకు చీరల పంపిణీ

విశాలాంధ్ర-కందుకూరు: కందుకూరు పట్టణ పరిధిలోని దివివారి పాలెం గ్రామంలో నూతనంగా నిర్మించినలిశ్రీ సీతా సమేత కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేకం మహెూత్సవ కార్యక్రమం సందర్భంగాలిదివివారిపాలెం ఎస్‌టి కాలనీ వాసులు కి చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దివి తిరుపతి నాయుడు, దివి నరసింగరావు,దివి ప్రసాద్ రావు తానికొండ ఆంజనేయులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్టీసి డిపోలో ప్లే కార్డులతో నిరసన ర్యాలీ

విశాలాంధ్ర-రాపూరు:రాష్ట్ర కమిటి పిలుపు మేరకు గురువారం రాపూరు డిపో ఎన్ఎంయుఏ కార్యదర్శి ఏవి. రమణయ్య ఆధ్వర్యంలో ప్లేకార్డులతో నిరసన ర్యాలీ, గేట్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జోనల్ కార్యదర్శి కె.లుక్సన్ విచ్చేసి ప్రసంగించారు. 1/2019 సర్కులర్ అమలు చెయ్యాలని, గత 4 సంవత్సరాలనుండి ఆగిపోయిన ప్రొమోషన్స్ వెంటనే ఇవ్వాలని, పాత వైద్యవిధానం అమలు చెయ్యాలని, నైట్ అవుట్ అలవెన్స్ 400రూపాయలు చెయ్యాలని, గ్యారేజి సమస్యలు వెంటనే నెరవేర్చాలని, ఆఫీస్ సిబ్బంది సమస్యలు పరిష్కారం చెయ్యాలని, మహిళా ఉద్యోగులు సమస్యలు వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ ఏవి. రమ ణయ్య, గ్యారేజి సెక్రటరీ కె సుధాకర్ టి భాస్కర్, ప్రసంగించారు. ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ ఆర్. సుబ్బయ్య సి సి ఎస్ డెలిగేట్ ఎస్ కె. నిస్సార్ అహ్మద్ గ్యారేజి ప్రెసిడెంట్ వి. హరిబాబు ఉద్యోగులు పాల్గొన్నారు.

ఘనంగా పౌష్టికాహార పక్షోత్సవం

విశాలాంధ్ర-గుడ్లూరు : మండలంలోని తెట్టు సెక్టార్ పొట్లూరు గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పౌష్టికాహార పక్షోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భవతులకు బాలింతలకు తల్లులకు పౌష్టికాహారం ఎలా తీసుకోవాలో సూచించారు. ఆడపిల్లలు 18 సంవత్సరాలు నిండకుండా వివాహం చేసుకోకూడదని, బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల శారీరకంగా మానసికంగా ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. చిన్న వయసులో గర్భం దాల్చితే పుట్టే పిల్లలు పౌష్టికాహార లోపంతో పుడతారని పిల్లలు ఎదుగుదలకు కుంటుపడుతుందన్నారు. పౌష్టికాహార లోపంతో బాగా ఇబ్బంది పడే పిల్లలను హాస్పిటలకు తీసుకువెళ్లి వైద్యం సలహాలతో మందులు వాడాలని పౌష్టికాహారం తీసుకోవాలని. తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ కామేశ్వరి అంగన్వాడి కార్యకర్తలు, అమీర్ నిషా,రమాదేవి గర్భవతులు, తల్లులు,బాలింతలు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతో పండించిన ఆకులు,కాయగూరలతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-రాపూరు:రాపూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కేంద్రాల్లో సిడిపిఓ సునంద ఆదేశాలతో సేక్టర్ సూపర్ వైజర్ల ఆధ్వర్యంలో గురువారం గోనుపల్లి సేక్టార్ పరిధి లోని గుండవోలు పంచాయతీ అంగన్వాడి కేంద్రంలో సూపర్ వైజర్ రాజ్యలక్ష్మీ నేతృత్వంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.సేంద్రియ ఎరువులతో పండించిన ఆకుకూరలు, కూరగాయలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చున్నారు. తక్కువ ఖర్చుతో లభ్యమయ్యే ఆకు కూరలు చిరుధాన్యాలు ప్రోటీన్లు కొవ్వు పదార్థాలు విటమిన్లు గురించి గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగ న్వాడి కార్యకర్తలు,గర్భవతులు, బాలింతలు,తల్లులు,కిషోరి బాలికలు పాల్గొన్నారు.

కాగితాల పూరులో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలం కాగితాలపూరు హెచ్ డబ్ల్యు ఏ డబ్ల్యు సి అంగన్వాడి కేంద్రంలో పోస్టికాహర వక్షోత్సవం కార్యక్రమం నిర్వహించారు.గురువారం మనుబోలు మండలం కాగితాలపూరు అంగన్వాడి కేంద్రాల్లో మనుబోలు సేక్టార్ సూపర్ వైజర్ సిహెచ్ రమణమ్మ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ మాట్లా డుతూ గర్భవతులకు బాలింత లకు,తల్లులకు పుట్టిన బిడ్డనుండి 1000 రోజుల సంరక్షణ అంశంపై గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అబ్దుల్ సత్తార్, గౌరీ అంగన్వాడి కార్యకర్తలు: విజయమ్మ ,రేవతి, మహాలక్ష్మి ,ఏ డబ్ల్యూ హెచ్ సువరత్నమ్మ, గర్భవతులు, బాలింతలు , తదితరులు పాల్గొన్నారు.

ధూప దీప నైవేద్యాలతో అలరారుతున్న శ్రీ షిరిడి సాయి బాబా మందిరం

విశాలాంధ్ర-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడులో సుంకర వారి ఆధ్వర్యంలో నిర్మితమైన శ్రీ షిరిడి సాయిబాబా మందిరం నిత్యం ధూప దీప నైవేద్యాలతో అలారారుతున్నదని భక్తులు తెలిపారు. నిత్యం సాయి నామస్మరణతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ప్రతి గురువారం మధ్యాహ్నం స్వామి తీర్థ ప్రసాదాలతో పాటు భక్తులకు అన్న ప్రసాద వితరణ చేస్తామన్నారు.

వేణుగోపాలస్వామి వారి భూముల వేలం పాట

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు వేణుగోపాలస్వామి దేవస్థానం వద్ద స్వామివారికి చెందిన ఆలయ భూములను వేలంపాట నిర్వహించారు ఈ వేలం పాటకి అధిక సంఖ్యలో కౌలు రైతులు పాల్గొని దేవాలయ నియమాలను అనుసరించి వేలంపాటలో డిపాజిట్లు దాఖలు చేయగా కొందరికి న్యాయం జరిగినట్లు ఎక్కువ మందికి అన్యాయం జరిగినట్లు భావిస్తూ అక్కడి నుంచి వెళ్లిపోగా మరి కొందరు అక్కడ జరిగిన తీరుపై పెదవి విరుస్తూ విమర్శలు చేస్తూ వెళ్లిపోయారు అధికారులు మాత్రం అనుకున్న పని అనుకున్న విధంగా అనుకున్న వ్యక్తులకు అప్పగించుకున్నాము అని భుజాలు పట్టుకున్నారు చివరికి ఇది ఏమవుతుందో ఎలా జరుగుతుందో వేచి చూడాలి

మైనింగ్ మాఫియాకు కొమ్ము కాస్తున్న తహసీల్దార్- డిపి పోలయ్య

విశాలాంధ్ర-రాపూరు:మైనింగ్ మాఫియాకు కోమ్ము కాస్తున్న తాహిసిల్దార్ అని అఖిల్ భారత రైతు కూలి సంఘం డిసి పోలయ్య తెలియజె సారు.ఈ సందర్భంగా పోలయ్య మాట్లాడుతూ రెండవ రోజు గురువారం కూడా తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరవధిక ధర్నా చెపట్టామన్నారు.అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కమిటీ ఆధ్వ ర్యంలో ఊటుకూరు దళితులపై మైనింగ్ మాఫియా పెట్టిన అక్రమ కేసులను, దళితులు అక్రమ గల ప్రభుత్వ భూములకు యాజమాన్యం హక్కు కల్పించాలని భూస్వాముల ఆధీనంలో ఉన్న సర్వేనెంబర్ 356, 359 గల 400 ఎకరముల ప్రభుత్వ భూములను ఆక్రమణలు తొలగించి దళితులకు ఇతర పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. అఖి ల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యాలయం నుంచి భూమిలేని నిరుపేదలు ఎర్రజెండాలు చేతబోని ప్రదర్శనగా బయలుదేరి సైదాపురం తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టామన్నారు. ప్రతిఘటన పోరాటాల ద్వారానే భూస్వాములు ఆధీనంలో ఉన్న ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సైదాపురం తాసిల్దార్ మైనింగ్ మాఫియాకు కొమ్ముగాస్తు వెంకట కృష్ణ మైనింగ్ కంపెనీకి దళితుల ఆధీనంలో 50 ఎకరాల ప్రభుత్వభూములను ఎటువంటి సర్వే లేకుండా అప్పగించ డం వల్ల అధికార పార్టీ అండదండలతో దళితులపై మైనింగ్ మాఫియాతో కలిసి పోలీసులు అక్రమ కేసులు బనాయించారన్నారు. ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కే రమేష్ మాట్లాడుతూ.. గత రెండు నెలలుగా ఊటుకూరు దళితులు ఆక్రమంలో ఉన్న ప్రభుత్వ భూములకు యాజ మాన్య హక్కు కల్పించాలని దళితులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తేయాలని ఆందోళన ప్రభుత్వ కార్యాలయం వద్ద ఆందోళన చేసి జిల్లా కలెక్టర్ కి వినత పత్రం అందజేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ ఊటుకూరు గ్రామంలో భూస్వాములు ఆక్రమంలో ఉన్న ప్రభుత్వ బంజరు,భూములను ఆక్రమణలు తొలగించి భూమిని లేని నిరుపేదల జాబితాను భూ పంపిణీ కార్యక్రమానికి తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు గడ్డం వెంకటేశ్వర్లు, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు బి మమత నాగమణి వెంకటరమణమ్మ, సంపూర్ణమ్మ, అఖిల భారత రైతు కూలీ సంఘం నాయకులు పి కోటయ్య పి శ్రీను చంటి,ఆనంద్ పాల్గొన్నారు.

సింగమనేని పల్లిలో పోషణ పక్వాడ కార్యక్రమం

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : మండలంలోని సింగమనేని పల్లి గ్రామంలో సీడీపీఓ శర్మిష్ట సూచనల మేరకు పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భవతులకి బాలింతలకి,మూడు సంవత్సరంలోపు పిల్లలకు, తల్లులకి 1000 రోజులసంరక్షణ, పోష్టికాహారం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిల్లలకు అన్న ప్రాసనం, ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల టీచర్ కల్పన, అంగన్వాడీ కార్యకర్తలు లలిత,నారాయణమ్మ, పద్మ, ఆచా గ్రామస్థులు పాల్గొన్నారు

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన

విశాలాంధ్ర-రాపూరు: అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా గురు వారం శ్రీ కరుణామయి ఇంగ్లీష్ మీడియం విద్యాసంస్థలో అగ్ని మాపకంతో అగ్నిప్రమాదం ఏర్పడు విధానం, దానిని నివారించు విధానాన్ని అగ్ని మాపక అధికారి వి.కుప్పయ్య తెలియజేసారు.విద్యుత్తు ప్రమాదములు,రోడ్డు ప్రమాదాలు,మొదలైనవి తెలుపుతూ వాటి సమయంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ఏ టెలిఫోన్ నెంబర్కి ఫోన్ చేయాలి ఇలాంటి విషయాలు పిల్లలకు తెలియజేశారు. అలాగే విద్యాసంస్థల హెడ్మాస్టర్ శంకరయ్య, టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ అందరికి అగ్ని ప్రమాదాలపై వివరణ తెలుపుతూ వాటి నివారించు సమయంలో ఎలాంటి జాగ్రత్తలు మెలకువలు తెలిపి వారికున్న సందేహాలను నివృత్తి చేయడమైందని కుప్పయ్య తెలియజేసారు.

అంత్యక్రియలకు అర్థిక సహాయం

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని గోనుపల్లి గ్రామంలో నిరు పేదలలో మృతి చెందిన వ్యక్తుల కుటుంబాలకు అంత్యక్రియలకు గోనుపల్లి స్థానికులు ఈగా రాజా రెడ్డి సొంత నిధులు 5 వేలు అర్థిక సహాయం అందించారు. గురువారం గోనుపల్లి గ్రామంలోని అరుం దతీయవాడలో మృతి చెందిన దండు బండయ్య అంత్యక్రియలకు కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి రూ. 5000 ఆర్థిక సహాయం అందజేశారు.

ప్రకృతి వ్యవసాయం పై అవగాహన

విశాలాంధ్ర-కలువాయి : మండల కేంద్రంలోని వెలుగు కార్యలయంలో ప్రకృతి వ్యవసాయం పై వ్యవసాయ శాఖ అధికారి ప్రతాప్, వెలుగు సిబ్బందితో కలసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివోఏలు గ్రూపు సభ్యులలో ఒకరిని ఎంచుకొని ఒక సెంటు నుంచి ఐదు సెంట్లు వరకు ప్రకృతి వ్యవసాయం చేసేట్లు గ్రామాలలలో అవగాహన నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసి వెంకట రత్నమ్మ వెలుగు ఏపీఎమ్ రవికుమార్, ప్రకృతి వ్యవసాయం విభాగంలో జిల్లాస్థాయి అసోసియేట్ చంద్ర,వ్యవసాయ శాఖ ఏఈఓలు, వివిఏలు ,కూటమి నాయకులు టీడీపీ మండల కన్వీనరు గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, చల్లరఘురాంరెడ్డి, చల్ల, విజయ భాస్కర్ రెడ్డి, బిజెపి మండల నాయకుడు డి పెంచలయ్య(డిపి) తదితరులుపాల్గొన్నారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-కొండాపురం : పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ఐసిడిసి సూపర్వైజర్ శ్రీదేవి అన్నారు. గురువారం మండల కేంద్రమైన కొండాపురం లోని స్థానిక అంగనవాడి కేంద్రంలో అలాగే చింతల దేవి,రేణమాల అంగన్వాడీలో పోషకాహార మాసోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో లభ్యమయ్యే ఆకుకూరలు చిరుధాన్యాలు ప్రోటీన్లు కొవ్వు పదార్థాలు విటమిన్లు గురించి గర్భవతులకు బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగనవాడిలు సునీత ,అంకమ్మ ,రిజ్వాన పర్వీన్, శ్రీదేవి, మానస, అపర్ణ ,రాజేశ్వరి, రమాదేవి ,మాలతీ, ఏఎన్ఎం సంపూర్ణ దుర్గ తదితరులు ఉన్నారు.

తల్లులు పిల్లల పెరుగుదలపై అవగాహన- సౌజన్య

విశాలాంధ్ర-రాపూరు: రావిగుంటపల్లి అంగన్వాడి కేంద్రంలో వెపినాపి సేక్టార్ సూపర్ వైజర్ సౌజన్య ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ్ జరిగింది. గురువారం గర్భవతులకు,బాలింతలకు, తల్లులకు ,తల్లి గర్భధా రణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,పిల్లల తల్లులు పిల్లలు తగిన వయసులో తగిన విధంగా పెరుగుతున్నారా లేదా అనే విషయాన్ని పరిశీలిస్తూ ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు,బాలింతలు పాల్గొన్నారు.

మల్లమ్మ గుంటలో శ్రీరామ నవమి వేడుకలలో వసంతోత్సవాలు, పారువేట

విశాలాంధ్ర-రాపూరు: స్థానిక మల్లమ్మ గుంట శ్రీరామ మందిరంలో అలయ ప్రధాన అర్చకులు పెంచలయ్య శ్రీ రామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహిసున్నారు.అందులో బాగంగా గురువారం స్వామి వార్ల వసం తోత్సవాలు కార్యక్రమంలో చిన్న పెద్ద తేడాలేకుండా వసంతాలు చల్లుకొని గ్రామోత్సవం నిర్వహిం చారు. సాయంత్రం పారు వేట నిర్వహించి సీతారామ సమేత లక్ష్మణ్, అంజనేయ స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణి చేసారు.

కేజీబీని అకస్మికంగా తనిఖీ చేసిన అధికారులు

విశాలాంధ్ర-గుడ్లూరు : సమగ్ర శిక్ష అసిస్టెంట్ ప్రాజెక్ట్ కోఆర్డినేర్ డాక్టర్.వెంకటసుబ్బయ్య,జెసి డివో. మమత ఆకస్మికంగా మొగులూరు గ్రామంలో ఉన్న కేజీబీవీని తనిఖీ చేశారు.. అక్కడ ఎస్ఓ, స్టాఫ్, స్టూడెంట్స్ తోటి అక్కడ జరుగుతున్న కార్యక్రమంలను గురించి, అలాగే విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే భోజనం వాటి మెనూ, శుభ్రత తదితర అంశాలను పరిశీలించి వాటివివరాలు కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఐన ఎ. అమృత జోష్న అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత గుడ్లూరు ఎంఆర్సిని సందర్శించారు. ఎంపీపీస్ మెయిన్ నందు పనులు ఆగి ఉన్న 5 తరగతి గదుల పూర్తి డీటెయిల్స్ ను పంపవలసినదిగా ఏఈ వేణు గోపాల్కు సూచించారు.సర్వేపల్లి రాధా కృష్ణన్ స్టూడెంట్స్ కిట్స్ ఉంచే మండల స్టోరేజ్ పాయింట్ ఐన జడ్పీ హెచ్ ఎస్ గుడ్లూరులోని నూతన రూమ్స్ని పరిశీలించారు.

పేద రైతుకు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ఆర్ధిక సహాయం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: విడవలూరు మండలం దంపూరు గ్రామంలో గడ్డివామి కాలిపోయిన సంఘటనకు సంబంధించి పసల శంకరయ్య అనే రైతుకు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సూచనల మేరకు టిడిపి యువ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి ఆర్ధిక సహాయం అందచేశారు. నెల్లూరు మాగుంట లే అవుట్‌లోని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నివాసంలో అడపాల శ్రీధర్ రెడ్డి, చౌకిచర్ల నీటి సంఘం అధ్యక్షులు విజయ రాఘవన్,మండల టిడిపి నేతలు పసల శంకరయ్యకు ఆర్ధిక సహాయం అందజేశారు.

మండల కేంద్రానికి తలమానికం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల

విశాలాంధ్ర - వరికుంటపాడు :మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల మండల కేంద్రానికే తలమానికంగా ఉంది. విశాలమైన ప్రాంగణం, చుట్టూరా ప్రహరీ, పచ్చని చెట్లు పాఠశాల నిండా విద్యార్థినీ విద్యార్థులతో బహు సుందరంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో చూసేవారిని ఇట్టే కట్టి పడవేస్తుంది. ఉన్నతమైన విద్యతోపాటు, ఆట పాటలతో విద్యార్థులు ఉత్సాహంగా కనిపిస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మంచి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడం, విద్యార్థినీ విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిని నింపడం మా ప్రత్యేకత అని అన్నారు. ఈనెల 21వ తేదీన పాఠశాల ప్రాంగణంలో వేడుకలు జరుగునని అన్నారు.

కావలిలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-కావలి : కావలిలో మీకోసం క్రికెట్ ట్రోఫీని గెలుపొందిన ముసునూరు వారియర్ టీమ్ సభ్యులకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అభినందనలు తెలుపుతూ వారికి ట్రోఫీ, మెడల్, సర్టిఫికెట్స్ గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే విద్యార్థులు క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుంటూ క్రీడల్లో మంచి నైపుణ్యాన్ని ప్రదర్శించి రాష్ట్ర, దేశ ప్రతిష్టను పెంపొందించాలన్నారు. మీకోసం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు దిలీప్ కుమార్ రాయపాటి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న క్రీడా నైపుణ్యాలని గుర్తించి అటువంటి వారిని ప్రోత్సహించడంలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ టోర్నమెంట్లో పోటాపోటీగా అన్ని టీములు పోటీ పడగా అంతిమంగా ముసునూరు వారియర్స్ టీం అన్ని విభాగాలలో చక్కగా రాణించి విజయం సాధించడం ద్వారా మీకోసం ట్రోఫీని అందుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ట్రోఫీని గెలుపొందిన ముసునూరు వారియర్స్ టీంకు కావలి అభివృద్ధి ప్రదాత, నిత్య ప్రజా సేవకుడు, క్రీడలను ప్రోత్సహించే ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి చేతుల మీదుగా ట్రోఫీని,మెడల్స్‌ను, సర్టిఫికెట్స్‌ను ఇవ్వడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, టోర్నమెంట్ నిర్వహించిన డానియల్ బాబ్జి, ఎంపైర్స్‌గా వ్యవహరించిన ఆర్.డి.ఎస్ నికిత్, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాల దాహార్తికి నీటి తొట్టెల నిర్మాణం : పీడీ గంగా భవాని

విశాలాంధ్ర-వలేటివారిపాలెం : గ్రామాల్లోని మూగజీవాల దాహార్తిని తీర్చేందుకే నీటి తోట్టెలు నిర్మాణం చేపట్టినట్లు నెల్లూరు జిల్లా డ్వామా పీడీ గంగా భవాణి తెలిపారు. గురువారం వలేటివారిపాలెం మండలంలోని పోకూరు, సింగమనేని పల్లి గ్రామాలలో ఉపాధిహామీ నిధులతో ఏర్పాటు చేసిన నీటి తొట్టెలను ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మూగజీవాలకు తాగు నీటి ఇబ్బందులు తలెత్తకుండా దాహం తీర్చడానికి ఈ నీటి తొట్టెలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. పోకూరులో ఏర్పాటు చేసిన నీటి తొట్టెను చూసి ఆనందం వ్యక్తం చేసి పీల్డ్ అసిస్టెంట్ నవులూరి సుబ్బా నాయుడు ని అభినందించారు.పోకూరు నీటి తొట్టెను పీడీ పరిశీలిస్తున్న సమయంలోదారిన వెళుతున్న గొర్రెలు, మేకలు నీటిని చూసి వచ్చి నీటిని తాగడంతో పీడీ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మూగ జీవాల యజమానులను ఈ నీటి తొట్టెల వల్ల మీకు ఉపయోగమా కాదా అని అడగగా వేసవి కాలంలో నీటికి చాలా ఇబ్బందులు పడేవారమని ఈ నీటి తొట్టెను నిర్మాణం చేసి మీరు పుణ్యం కట్టుకున్నారని, ఈ నీటి తొట్టెను నిర్మాణం చేసిన పీల్డ్ అసిస్టెంట్ సుబ్బానాయుడు కు , అధికారులకు మూగ జీవాల యజమానులు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఏపీడీ బాబూరావు, ఏపీఓలు దయాసాగర్, ఉమా మహేష్, సమీర్ బాషా, ఈసీ.వంశీ. టిఏలు మాల కొండయ్య, అశోక్, నాగార్జున, ప్రసాదు, మాలకొండయ్య, పీల్డ్ అసిస్టెంట్ నవులూరి సుబ్బానాయుడు, నాయకులు నలమోతు రవీంద్ర, బొల్లినేని నరసింహం, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, రావి కృష్ణ, తిరుమలరావు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం పాల్గొన్నారు.

భూసార పరీక్ష తప్పనిసరి :ఏవో ఆంజనేయ నాయక్

విశాలాంధ్ర-ఉదయగిరి : స్థానిక మండలంలోని ప్రతి ఒక్క రైతు తమ భూములకు సంబంధించి భూసార పరీక్ష తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్ పేర్కొన్నారు గురువారం స్థానిక మండల మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో భూసార పరిరక్షణ-బంగారు నేల- బంగారు పంట భూసార పరిరక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఏవో మాట్లాడుతూ మండలంలోని 17 రెవెన్యూ గ్రామాలకు 340 భూసార పరీక్షలు చేపడతామని జిల్లా వ్యవసాయ అధికారిని తెలియజేశామన్నారు. భూసార పరీక్షల్లో 12 రకాల మూలకాలు పరీక్ష నిర్ధారణ చేసి రైతులకు భూసార పరీక్షలకు సంబంధించిన పత్రాలను గ్రామస్థాయి వ్యవసాయ ఉద్యాన అధికారుల ద్వారా రైతులుకి అందజేస్తామని అన్నారు ప్రతి రైతు తప్పనిసరిగా ఖరీఫ్ పంట సమయం ముందు భూసార పరీక్షలు నిర్వహించుకొని తద్వారా వచ్చినటువంటి భూసార పరీక్ష పత్రాలను గమనించి పంటలకు ఎరువులను వాడటం ద్వారా రైతులకు పంట ఖర్చు తగ్గి ఆదాయం పెరుగుతుంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయి వ్యవసాయ ఉద్యాన సహాయకులు విస్తీర్ణ అధికారి పాల్గొన్నారు.

ఆటో యూనియన్ నాయకుడి ఉత్తర క్రియలు

విశాలాంధ్ర -మనుబోలు: మండల కేంద్రమైన మనుబోలు ఆటో యూనియన్ నాయకులు పాలెపు శివకుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం పాఠకులకు తెలిసిందే, ఈ క్రమంలో గురువారం ఆయన నివాసంలో ఉత్తర క్రియలకు టిడిపి నేతలు పచ్చిపాల రామిరెడ్డి, సానే వెంకట రమణయ్య ,శివుడు రాజా ,వైకాపా నేతలు మండల కన్వీనర్ భూమిరెడ్డి హరి గోపాల్ రెడ్డి ,దాసరి భాస్కర్ గౌడ్, ఏలూరు భాస్కర్ రెడ్డి ,మహేందర్ రెడ్డి, అదేవిధంగా ఏఎంసి డైరెక్టర్ బిజెపి నేత బోలా శీను తదితరులు హాజరై శివకుమార్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.

సైబర్ నేరగాళ్లు పట్ల జాగ్రత్తగా వుండండి :ఎంపిడిఓ భవాని

విశాలాంధ్ర-రాపూరు:మండల ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా,జాగ్రత్తగా ఉండాలని మండల అభివృద్ధి ఆధికారిణి భవాని తెలియజెసారు. ఈసంద ర్భంగా భవాని మాట్లాడుతూ అపరి చితుల నుంచి వచ్చె మొబైల్ నెంబర్లకు బదులివ్వకండి,డిజిటల్ అరెస్టుల లాంటివి లేవని,మీ మొబైల్‌లో బెట్టింగ్ యాప్‌లు, డౌన్‌లోడ్ చెసుకోవద్దన్నారు. వాటిని సోషల్ మీడియా ద్వారా ఇతరులకు షేర్ చెయరాదన్నారు. అలా చెస్తే ఇబ్బందులు కొనితెచ్చుకోన్నట్లేనన్నారు. బెట్టింగ్ యాప్‌లు, ఉపయెగించిన,ఇతరులకు ప్రమోట్ చెసినా చట్టరీత్యా నెరమని,మీకు లాటరీ తగిలింది గెలిచారు అంటు సైబర్ నేరగాళ్లు మిమ్ములనుమోసం చేసె అవకాశాలున్నాయి. అపరిచితు లెవ్వరికి మీ వ్యక్తిగత వివరాలుబ్యాంక్ ఖాతా వివరాలు,ఓటీపి వివరాలు చెప్పకూడదన్నారు. మహిళలు, చిన్నారుల భద్రతకు శక్తి యాప్ ఉపయేగించు కోవాలని.మీ స్మార్ట్ ఫోన్లోని ప్లే స్టోర్ నుంచి శక్తి యాప్ ను డౌన్ లోడ్ చెసుకోవాలని, శక్తి యాప్ అనేది వేళలో మీ అత్మీ య నేస్తం అని తెలియజెసారు. ప్రభుత్వ వాట్స ప్ నెంబర్ 95523 00009 ను మన మిత్రా (వాట్సాప్ గవర్నెన్స్) పెరుతో సేవ్ చెసుకొండనిహాయ్ అనండి హాయిగా సేవలు పొందండి.

అంగన్వాడి కేంద్రలలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమా- సిడిపిఓ

విశాలాంధ్ర-మనుబోలు: మనుబోలు మండలంలోని అంగ న్వాడి కేంద్రాల్లో ఈ నెల 8వ తేది నుండి 22వ తేది వరకు జరుగుతున్న పోషణ్ పక్వాడ్ పక్షోత్సవాలలో భాగంగా వెంకటాచలం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడి పిఓ విజయలక్ష్మి పోషణ్ పక్వాడ్ కార్యక్రమం గురువారం మడమనూరు గ్రామ అంగన్వాడి కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ జిల్లా శిశు సంక్షేమ శాఖ పిడి ఆదేశాల మేరకు వెంకటాచలం ప్రాజెక్ట్ పరిధిలోని అన్ని అంగన్వాడీ కేంద్రంలో ప్రతిరోజు పోషణ్ పక్వాడి కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈసందర్భంగా తల్లులకు, గర్భవతులకు,బా లింతలకు పోషకవిలువలు కలిగిన అహారం తీసుకోవాలని, సేంద్రియ ఎరువులతో పండించే కురగాయలలో పోషక విలువలు ఎక్కువగా వుంటాయని, పోషకాహార లోపంతో వుండె పిల్లలను ఎలా రక్షించు కోవా లని,పలు విషయాలపై అవగాహన కల్పించారు. పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో గర్భవతులకు, బాలింతలకు పౌష్టికాహారం యొక్క ప్రముఖ్యత,బిడ్డ మొదటి 1000 రో జుల ప్రాముఖ్యత గురించి, పోషణ్ ట్రకర్ అప్ ఏ విదంగా ఉపయెగించాలి,తీసుకోవలసిన పోషక విలువలు గలిన అహారంపై తీసుకోవలసి న జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. గర్భవతులకు,బాలింతలకు పో షణ్ పక్వాడ్ పై అవగాహన కల్పించారు.పోషణ్ అభియాన్ అనెది పిల్లలు కౌమారదశలో వున్న బాలిక లు, గర్భిణి స్త్రీ లు,పాలిచ్చె తల్లులకు పోషకాహర ఫలితాలను మెరుగు పరచడానికి ఈ కార్యక్రమం ప్రదాన ఉద్దేశమన్నారు.ఈ కార్యక్రమంలో మడమనూరు సెక్టార్ సూపర్వైజర్ పద్మజ అంగన్వాడి టీచర్లు: ఉమా ,కాంతమ్మ ,జ్యోతి, రాజేశ్వరి ,ఆయాలు గర్భవతులు ,బాలింతలు పాల్గొన్నారు.

ఆదర్శప్రాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్

విశాలాంధ్ర-ముత్తుకూరు : సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉత్తమ ఉపాధ్యాయుడు ,భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి, రెండవ రాష్ట్రపతిగా భారతదేశానికి ఎన్నో సేవలు అందించి దేశ ప్రజలకు ఆదర్శప్రాయుడు అయ్యాడని జనసేన సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు తెలిపారు. గురువారం సర్వేపల్లి రాధాకృష్ణన్ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి ఘనంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. భారతదేశ జ్ఞాన సంపదను ఇచ్చిన మహనీయ మూర్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆయన ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో సర్వేపల్లి గ్రామంలో పూర్వికులు నివాసము ఉన్నారన్న రు.ఉన్నత చదువుల నిమిత్తం మద్రాసు రాష్ట్రానికి తరలి వెళ్లడం, రాష్ట్రం విడిపోవడం జరిగింది .నేడు ఆయన వర్ధంతి సందర్భంగా త్వరలోనే ఆయన గుర్తుగా సర్వేపల్లి గ్రామంలో ఆయన యొక్క విగ్రహాన్ని స్థాపిస్తామని వర్ధంతి సందర్భంగా తెలియజేస్తూ నేటి బాలబాలికలు ప్రతి ఒక్కరు కూడా సర్వేపల్లి రాధాకృష్ణన్ గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటాచలం మండలం ఏఎంసిడైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, వెంకటాచలం మండల కార్యదర్శి సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల సీనియర్ నాయకులు రహీం, అశోక్ ,సుమన్, మస్తాన్, రహమాన్, చిన్న, కిరణ్ ,తదితరులు పాల్గొన్నారు.